# ఎన్ని సార్లు వేసినా సంతృప్తిపరచడంలేదు.

## అనుకొన్న "ఫీలింగు" రాలేదు. చిత్రాన్ని చూస్తున్న మిత్రులంతా అద్భుతంగా ఉందనే అంటున్నారు.

# గుడిసె దీర్ఘరోగి

చాగంటి సోమయాజులు



ముప్పై విధాల మార్చి చూశాను. "ఫీలింగు" రాలేదు!

చిత్రం అద్భుతంగానే ఉంది. తెల వర్ణాలతో వేసిన "దీర్ఘరోగి" చిత్రం!

గుడిసె. దాని ముందు నులకమంచం మీద కూర్చుని దీర్ఘరోగి. గుడిసె వెనక్కి. రెండు యూక చెట్లు వాటి మానులు ఏటేటా ఒక్కొ ఏడూ పొదలకుండా - తిల్లుకి సరికిన నులుకలు-మెట్లు కట్టి ఉన్నాయి. వాటి తలల కింద తెగకోసిన పేకలిక కీలు కుండలున్నాయి. ఐమూల చిత్రానికి తూకం సరిపెడుతూ నాలుగు కొమ్మలు జాపి పంది పడుకుని ఉంది. బాగా వెనక ఆకాశం చివరిదాకా ప్రదేశ వైశాల్యం కనబడుతుంది. అదీ నే వేసిన చిత్రం.

రంగుల కలయిక, పరస్పరం ఖండించుకుంటూ అడ్డదిడ్డంగా వేసిన రేఖల పొందిక బహుమంచి చిత్రాన్ని శాస్త్రీయత్వా రూపొందించాయి. రంగులూ రేఖలు సరిపోతే ఏమి రాసినా చిత్రమే. రోగి మొహంలో "ఫీలింగు" నేను కోరుకొన్నట్టు రాలేదు. దీర్ఘరోగి అని తెలుస్తున్నది. రోగపు తీవ్రత అనుకున్నంత ఆవశ్యప్రాయంగా బహిర్గతం కాలేదు. గుడిసె అద్భుతంగా సెటయి అమిరింది. రోగి మొహం, చూపు నన్ను సంతృప్తిపరచడంలేదు.

నా చిత్రాలలో ఆది నుంచి గుడిసెకి ప్రాధాన్యత అధికం. దృశ్య చిత్రం నేనేది వేసినా అందులో ఎక్కడో ఒకచోట గుడిసె చోటుచేసుకుంటుంది. గుడిసె అందం నన్నెప్పుడూ ఆకర్షిస్తుంది. ఏళ్ళ తరబడి శిల్పులంతా చేరి కట్టిన తాజ్ మహల్ గోడ కన్నా పాడేరు కొండ చరియల్లో నవరవాడి




అలంకరణ

చిత్రం: వై. బాలయ్య, సిద్దిపేట.

గుడిసె ఎన్నాళ్ళో ఏరుస్తుంది.

కోటలు ఎవరో, రాజ్యం రాముని కవికి కోరాలా. గుడిసె చిత్రం వెయ్యని ప్రారంభ చిత్రకారులూ ఉండరనిమాట నా నమ్మకం కాని నా తొలి బహుమతి చిత్రం గుడిసే అన్ని దేశాల చిత్రకారుల చిత్రాలో గుడిసె కనబడుతూ ఉంటుంది. చిన్నప్పుడు దాని అందం ఒక్కటే నన్ను ఆకర్షిస్తూ ఉండేది. ఇప్పుడూ ఆనందం కలిగిస్తుంది. ఐతే విషాదం కలుస్తుంది. పెద్దపుల సౌందర్యంలో క్రౌర్యంలాగ.

చిన్నప్పుడు నా అభిమాన కవి "వర్డ్స్ వర్తు". "ఎక్స్కర్షన్" (Excursion) కావ్యాన్ని చదువుతూ గొంతెత్తిన బంతమీద కూర్చుని ప్రకృతి సౌందర్యంలో లీనమై పోయేవాణ్ణి. చిత్రం వేస్తుంటూ రంగులో రంగులు కలుపుతూ కాంతి తరంగుల పై చిత్రిలో కలిసిపోయేవాణ్ణి. తాదాత్మ్యం పొందేవాణ్ణి. భూమ్మీద మనిషై పుట్టినందుకు సౌందర్యానికి ముగ్ధుణ్ణౌతూ ఆస్వాదిస్తూ జీవించడమే పరమావధిగా కనబడేది.

ఇదంతా ప్రారంభ యౌవనంలో ప్రారంభ చిత్రకారుడిగా.

సామాజిక జ్ఞానం కలిగిన తరవాత తెలిసింది. కోటానుకోట్ల ప్రజలు పెళ్ళాం పిల్లలతో గుడిసెల్లోనే జీవిస్తున్నారనీ—కోటానుకోట్లు సగం తిండీ లేక దరిద్ర జీవితం శ్రీరాములువారి కాలం నుంచీ, అశోకులవారి కాలం నుంచీ నేటిదాకా జీవిస్తున్నారనీ. గుడిసెలోనే పుట్టి గుడిసెలముందు దుర్భరమైన చావులు చస్తున్నారనీ- మొగవాడు

గోచితో, ఆడది చింకికోక కుళ్ళు కంపుతో బతుకంతా బతుకుతూ మానం కాపాడుకొంటున్నారనీ కాస్త జ్ఞానం వచ్చాకే తెలిసింది. గుడిసే ఈ దేశపుడి నివాసం. ఈ జాతి ప్రతీక. గాంధీజీ ఎక్కడకి వెళ్ళినా గుడిసె కట్టుకునేవాడు. గుడిసెల్లో తొంగేవాడు. అంగవస్త్రం కట్టేవాడు. కోటానుకోట్ల మూగజీవుల ప్రతినిధి.

పైపైని చూస్తే గుడిసె కృష్ణశాస్త్రి గీతం. లోలోతుకి చూస్తే గుడిసె భయానక కాలగూడు. గూడుమీద "తెలని షాభూవి కుండలు గగనమ్మున చుక్కలు."

అతి మనోజ్ఞమైన గుడిసెనా "దీర్ఘ రోగి" చిత్రంలో వేశాను. ఈ చిత్రం నారాయణబాబు "దేశమాత", శ్రీశ్రీ "భిక్షు వర్షీయసి" గీతాలేతాలెత్తగా పైట కొచ్చింది.

ఈ చిత్రం నా ఊహలోకి రావడానికి యదార్థ సంఘటన ఒకటుంది. ఊరవతలికి షికారుపోతే మర్రిచెట్టు కింద పల్లెటూరి వాళ్ళు సేదతేరుతున్నారు. రోగగ్రస్తుణ్ణి నులకమంచంమీద వాళ్ళ పల్లెనుంచి పదహారు మైళ్ళు పట్నంలో పెద్దాసుపత్రికి మోసుకొచ్చారు. అక్కడ వైద్యం వల్ల ప్రయోజనం లేకపోగా తిరిగి వాళ్ళ పల్లెకు పదహారు మైళ్ళూ మోసుకుపోతూ ఉంటే పట్నం చివరికి రాకుండానే. ఆ నులక మంచంమీదే ఎక్కడో ప్రాణం గుటుక్కుమంది. నులక మంచంతో ఆ శవాన్ని కింద దించి మర్రికింద చతికిలపడ్డారు. పదహారు మైళ్ళు మోసి మోసుకొచ్చారు పదహారు మైళ్ళూ శవాన్ని మోసుకెళ్ళాలి.

అది చూసి దీర్ఘరోగి చిత్రం కాన్వాసుకి ఎక్కించాను. పూర్తిచేశాను. ఏం లాభం? రోగి చచ్చిపోతాడేమో అన్నట్లు ఉండాలి. బాధ మొహంనిండా మూర్తీభవించాలి. ఎన్నెన్నో ప్రయత్నాలు చేశాను. ఆ మొహంకోసం. ఆస్పత్రుల ముందు నిలబడి ఎందరెందరో రోగుల్ని పరిశీలన చేశాను. ఎక్కడా నాకు కావలసిన 'ఫీలింగు' దొరకలేదు.

చిట్టచివరకి కృతకృత్యుణ్ణయాను వచ్చేసింది నా క్కావలసిన ఫీలింగు." మహాద్భుతమైన చిత్రం "బోద్లేరు" గీతాన్ని మించిపోయింది. విమర్శకులు ఆకాశానికి ఎత్తేశారు. ప్రదర్శనాలలో బహు


MAHARAJAS ARE FORGOTTEN
BUT NOT THEIR
SPLENDOUR & STYLE

Now : You can live in Regal style and Royal comfort at the Prestigeous

maharaja's suite
hotel
mamata

* Superbly designed for style and comfort.
* Breath-taking bathroom with bath tub, telephone, piped music and fans.
* Refrigerator, wall to wall carpet and many other features.

You can present a "HONEYMOON GIFT COUPON" for a newly married Couple or Host a compact meet or even Shoot a movie.

ALL THIS ON A SPECIAL FABULOUS DISCOUNT TARIFF. HURRY UP AND RESERVE NOW

You are most welcome to have a look by prior appointment between 5 & 7 p. m. Dial 61251 • Reception, Hotel Mamata, Vijayawada.



HOTEL
mamata

హోటల్ మమత
గవర్నరుపేట, విజయవాడ.

మమతతో కూడిన ఆతిథ్యమునకు,
రుచికి, శుచికి
'మమత'
ఎయిర్‌కండిషన్డ్ రెస్టారెంట్
దర్శించండి.

మతులందుకొంది. బొంబాయి కోటీశ్వరుడు కొనేశాడు. నా చెయ్యి దాటి వెళ్ళిపోయింది. నాలుగు వేలు ఖరీదు పెడితే ఎందుకూ కొనడనుకొన్నాను. ఒకడు చిత్ర కళా ప్రదర్శనంలో కొనేశాడు–నా చిత్రం ఇంక నాది కాదు!

ఆ చిత్రం బొంబాయి పట్టణంలో మలబారు గుట్టలదగ్గర కోటీశ్వరుడి మహాసౌధంలో ఉంది! ఆయన హాలు ఒక చిత్ర కళా ప్రదర్శనశాల. చూడ్డానికి వెళ్ళండి. నేను వెళితే కౌగలించేసుకున్నాడు. కాలువా వేసి సత్కరించాడు. ఆయన మిత్రులందరికీ పరిచయం చేశాడు. ఎవరెళ్ళినా ఓపికతో చిత్రాలన్నీ చూపిస్తాడు. వివరించి చెపుతాడు. టీ యిచ్చి పంపుతాడు.

నా చిత్రంలో ఉన్న "ఫీలింగు"కి ఆ మహానుభావుడు కొనలేదు! చిత్రంగా చిత్రానికి ఉన్న విలువనిబట్టి కొన్నాడు! ఆ చిత్రం ఎన్నిసార్లు చూసినా ఆ కోటీశ్వరుడిలో ఏ మార్పూ కలగదు. ఆ చిత్రంలో ప్రధానమైన రంగు ఏమిటో మిగిలిన రంగులన్నీ ఎలాగా మిళితమైనాయో చిత్రం ఏ విధంగా "కంపోజు" అయిందో లాంటివి ఆయన నేర్పుతో తెలివిగానే చెపుతాడు.

ఒక్క సుగుణం అతనిలో ఉంది. చిత్రాలని అన్ని ముఖ్యమైన ప్రదర్శనలకి పంపుతాడు. నా "దీర్ఘ రోగి" చిత్రం ఈ దేశానికి సందేశాన్ని ఇస్తూ ఎక్కడఉన్నా దాని పని అది చేస్తూనే ఉంటుంది.

చిత్రాన్ని చూసి చూడ్డంతో "దీర్ఘ రోగి" మొహంలోకి దృష్టిని లాగేస్తుంది. రోగి చూపుతో చూసేవాడిచూపు కలుస్తుంది. గుండె గుభేలు మంటుంది! ఆ చూపు ఏదో అర్థిస్తూ ఉంటుంది. భరించ శక్యం కాని బాధతో. మరణ వేదనతో మనని ఏదో ప్రశ్నిస్తున్నట్టు. కోరుతున్నట్టు కనబడుతుంది. సరియైన మందు వెయ్యమనా? గొంతుకలో కాస్త మంచినీళ్ళు పొయ్యమనా? నేనిలాగ చావవలసిందేనా? చంపుతారా? ఎన్నాళ్ళు చంపుతారు? అని వెయ్యి ప్రశ్నలు వేస్తున్నట్టు ఉంటుంది.




ఆ చూపులో ఆ మొహంలో అంత "ఫీలింగు" పట్టేసింది! ఆ "ఫీలింగు" ఎలాగ పట్టుకున్నాను? నా బుద్ధి కౌశలం మాత్రం కాదు. కాపీ కొట్టేశాను!

ఎక్కడ దొరికిందా మొహం? ఇంటికొచ్చిన ముష్టిదాని మొహం చూసి చూడ్డంతో "అమ్మయ్య" అనుకొన్నాను. నాకు కావలసిన మొహం ఆ ముసలి ముష్టిదాని మొహం. దీర్ఘరోగంతో, సమీపించిన చావు స్పష్టంగా కనబడుతూ, కర్రపూతతో నడవలేక నడుస్తూ, అరవలేక అరుస్తూ ముష్టెత్తుకు బతుకుతున్నది. ఎందులోనో పడి ఎందుకీ బతుకని చావలేక బతుకుతున్నది.

గుమ్మంలోకి వచ్చి ముష్టిది ముష్టి అరుపు అరిచింది.

"నీకు తిండి పెడతాను..పావుగంట నిలబడతావా?" అని అడిగాను.

"కడుపుకి పెడితే బాబూ పావుగంటేటి? గంట నిలుసుంటాను" అంది.

"పావుగంట చాలు" అన్నాను.

"ఎందుకు బాబు?"

"నిన్ను చూస్తూ నీ బొమ్మ వేసుకుంటాను"

"ఎందుకు బాబూ?"

"నాకెందుకో కావాలి"

"మనిషిని సూసి ఎయ్యగలరా?" తెలివి తెలుసుకోవాలనే అడిగింది.

"వేస్తాను నువ్వు మాత్రం ఎండలో నిలబడాలి."

"ఎండేటి బాబు? బతుకంతా ఎండే! ఎండుతూనే బతికినాము ఎండపడక కూడె క్కడ? ఎండే మా ఎన్నెల" అన్నది ముసల్ది. ముష్టిది.

నిలబడి. ఎండ వెలుగులూ పడి దాని మొహంలో ఎనభై ఏళ్ళ జీవితపు బాధ, మరణవేదన దేదీప్యమానంగా దివ్యజ్యోతులై వెలుగుతున్నాయి! దివ్యత్వం అన్నింటా ఉంది వేదనలోనే చూశా!

ముసలి చేతులు మీదకెత్తి ఈగలు తోలుకొంది. జుత్తు ఎత్తి పట్టుకుంది.



"సాలభంజిక" (బేలూరు దేవాలయం) చిత్రం : ఈశ్వర్, కాకినాడ.3

"కదలక మొహం ఎత్తి నిలబో" అన్నాను.

"ఊరునిండా దిక్కుమాలిన ఈగలు! ఎక్కడికెళ్ళినా ఈగలే," అంది. ఊరినిండా ఈగలు లేవు. ముసలమ్మ మీద స్థిరపడి ముసలమ్మతో ఊరేగుతున్నాయి. కాళ్ళ నుంచి నెత్తిదాకా పట్టేశాయి. ఒంటినిండా జుమ్ముమంటున్నాయి. సరిగ్గా నాదీర్ఘరోగి!

ముసలమ్మ జుత్తు చీపురు దొంతిలాగ తెలగా మీదికి లేచి ఉం.. దాన్నంతా కూడ దీసి వెనక్కి ముచ్చటగా "ముచ్చటముడి" వేసుకుంది. నాకు కావలసినది దాని మొహ మొక్కటే అది జుత్తు సరిచేసి ముడివేసు కుంది." నా వొళ్ళు జల్లుమంది.

నలోనూ ఉంది సౌందర్య పిపాస. ముసిలి ముష్టిదానిలోనూ ఉంది సౌందర్యం కోసం తపన! అందంకోసం అన్వేషిస్తున్నాను. చుట్టూ అందగించుకొంటున్నాను. అందంకోసం ఆరాటపడుతున్నాను, అందం కోసమే బతుకుతున్నాను. చచ్చే ముసిలి ముష్టిదానిలోనూ అందగించుకోవాలనే వాంఛ మిగిలి ఉంది. నే బొమ్మ వేస్తానంటె బైటకొచ్చింది.

"జుత్తెందుకు ముడివేశావు!" అడిగాను అది ఎందుకు వేసుకుందో తెలుసూనే ఉంది.

"సింపిరిగా ఏటి బాగుంటాది!" అడిగింది! నేను గ్రహించినదీ ముసల్ది చెప్పింది ఒక్కటే! చింపిరిగా జుత్తు బాగుండదు. సంస్కరించుకోవాలి. అందమైన బతుకే అందరికీ కావాలి!

ఆ ముసిల్దాని మొహం "ఫీలింగే" నా దీర్ఘరోగి "ఫీలింగు" కాపీ! కాపీ కొట్టేశాను! దాని అదలాష్టం వాలిపోయి వొంగలు కారుతోంది. ఆ వొంగే ప్రబంధ కవుల అధరసుధ. దాని యౌవనంలో! దాన్ని ప్రేమించిన వాడు బతికి ఉంటే ఇప్పుడూ అదే!

"మనిషిని మనిషి ఏం చేస్తున్నాడో" దాని చూపు చెప్పేస్తున్నది,

ఆ మొహాన్ని నా చిత్రంలోకి దిగుమతి చేసుకున్నాను. దాని "ముచ్చటముడి" విని యోగించుకోలేక పోయాను.

ఆ "ముచ్చటముడి" మనిషిలో అంతర్గతమై ఉన్న సౌందర్య పిపాస, "గుడిసె" దీర్ఘరోగి" బీభత్స సౌందర్యంతో రమణీయార్థాన్ని ప్రతిపాదిస్తున్నాయి. ★

